# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 25-03-2026** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

1. **అమరావతిలో నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు.**

2. **ఎంఎస్ఎంఈ పరిశ్రమల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.**

3. **రాష్ట్రంలోని నీటి ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని ఆంధ్రప్రదేశ్ జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు.**

4. **పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలంగాణా రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు.**

5. **ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పర్యాటక రంగం కీలకమైన గ్రోత్ ఇంజిన్‌గా మారుతోందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు.**

==========================

అమరావతిలో పెద్దఎత్తున నిర్మాణ పనులు జరుగుతున్న నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో భద్రతను పర్యవేక్షించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాయపూడిలో నిర్మాణ సంస్థకు చెందిన పైపులు దగ్ధమైన ఘటనపై సచివాలయంలో సంబంధిత అధికారులతో నిన్న సమీక్షించారు. అమరావతిలో పనులు జరుగుతున్న ప్రాంతంలో అదనపు పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. అలాగే అనుమానితుల కదలికలపై నిఘా పెట్టాలని వారి రాకపోకలను కూడా గమనించాలని అధికారులకు ముఖ్యమంత్రి దిశా నిర్దేశం చేశారు.

-------------------------

ఆంధ్రప్రదేశ్‌లోని నీటి ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు ప్రభుత్వం ప్రాధాన్యతను ఇస్తోందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. వెలిగొండ ప్రాజెక్టు, పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనుల పురోగతిపై విజయవాడ క్యాంపు కార్యాలయం నుంచి సంబంధిత అధికారులతో దృశ్యమాధ్యమం ద్వారా సమావేశాన్ని నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ, పోలవరం, హంద్రీనీవా ప్రాజెక్టుల తర్వాత

వెలిగొండ, పోలవరం ఎడమ ప్రధాన కాలువ పనులకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని చెప్పారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే గోదావరి జలాలను అనకాపల్లి వరకు చేరేలా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు.

---------------------------

సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమల ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో స్వయం ఉపాధి అవకాశాలను పెంచుతున్నామని ఎంఎస్ఎంఈ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. పల్నాడు జిల్లా తాళ్లూరులో జరిగిన "ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సు"లో మంత్రి నిన్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ...

వాయిస్ ..30..సెకన్లు

---------------------------

ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం నగరం నాగావళి నది పరివాహక ప్రాంతాలలో తీర రక్షణ గోడలను నిర్మించాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఢిల్లీలో కేంద్ర హోంమంత్రి అమిత్ షాతో రామ్మోహన్ నాయుడు నిన్న ప్రత్యేకంగా సమావేశమైయ్యారు. ఈ సందర్భంగా నాగావళి నది వరదల సమస్యపై ప్రధానంగా చర్చించారు. అలాగే నాగావళి నది సముద్రంలో కలిసే చోట తీరం కోతకు గురికావడంపై అమిత్ షాకు వివరించారు. ఇందుకోసం జాతీయ విపత్తుల నిర్వహణ అథారిటీ నుండి నిధులు మంజూరు చెయ్యాలని కోరారు. దీనిపై అమిత్ షా సానుకూలంగా స్పందించారని రామ్మోహన్ నాయుడు తెలిపారు.

---------------------------

పేదల ఆరోగ్య సంరక్షణకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని విశాఖపట్నం జిల్లా ఇన్చార్జి మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. విశాఖపట్నం కింగ్ జార్జి ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగంలో 2 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన హార్ట్ లంగ్ హీమోథర్మ్ మిషన్ ను ఆయన నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,

వాయిస్ ..25..సెకన్లు

---------------------------

పర్యావరణ పరిరక్షణకు ఎలక్ట్రిక్ వాహనాల వాడకాన్ని పెంచాల్సిన అవసరం ఉందని రవాణాశాఖ తెలంగాణ రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎలక్ట్రిక్ వాహనాలల్లో ప్రోత్సాహక కార్యక్రమాన్ని హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి నిన్న ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎలక్ట్రిక్ వాహనాలకు రోడ్ పన్ను, రిజిస్ట్రేషన్ పన్నుల నుంచి పూర్తిగా 100 శాతం మినహాయింపు ఇస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఎలక్ట్రిక్ కార్లు, ద్విచక్రవాహనాల కొనుగోలుపై 10 నుంచి 20 శాతం రాయితీ ఇచ్చేందుకు పలు సంస్థలు ముందుకు వచ్చాయని తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధికి పర్యాటక రంగం కీలకమైన గ్రోత్ ఇంజన్‌గా మారుతోందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యాటక శాఖపై ఈరోజు సమీక్షాసమావేశం నిర్వహించనున్న నేపథ్యంలో అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో పర్యాటక శాఖపై మంత్రి

నిన్న ముందస్తు సమావేశం నిర్వహించారు. పర్యాటక రంగానికి సంబంధించిన దీర్ఘకాలిక ప్రణాళికలు, పెట్టుబడులు, హోటల్, హాస్పిటాలిటీ ప్రాజెక్టుల పురోగతిపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కందుల దుర్గేష్ మాట్లాడుతూ, పర్యాటకుల సంఖ్య పెంచేలా వినూత్న నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.

---------------------------

అభివృద్ధితో పాటు, అన్ని రంగాలలో బాపట్ల జిల్లా అగ్ర స్థానంలో నిలిచేలా అధికారులు కృషి చేయాలని జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమీక్ష కమిటీ సమావేశంలో ఆయన నిన్న పాల్గొన్నారు. వ్యవసాయ రంగానికి రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తుందని, సాగు, ఉత్పత్తులు పెంచడానికి ప్రత్యేక దృష్టి సారించిందని ఈ సందర్భంగా మంత్రి తెలియజేస్తూ ,

వాయిస్ ..30..సెకన్లు

---------------------------

డిజిటల్ యుగంలోనూ ఆకాశవాణి వార్తలు తమకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నాయని, ఆకాశవాణి డైరెక్టర్ జనరల్ రాజీవ్ కుమార్ జైన్ అన్నారు. ఆకాశవాణి హైదరాబాద్ ప్రాంతీయ వార్తా విభాగం ఆధ్వర్యంలో పార్ట్‌టైమ్ కరస్పాండెంట్స్, క్యాజువల్ న్యూస్ ఎడిటర్స్, న్యూస్ రీడర్లకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమానికి ఆయన నిన్న ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజీవ్ కుమార్ జైన్ మాట్లాడుతూ, ఆకాశవాణి తమ కరస్పాండెంట్లకు ఎప్పటికప్పుడు శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి వృత్తి మెలకువలను పెంపొందిస్తుందని అన్నారు. సామాజిక మాధ్యమాల కారణంగా వార్తలను తక్షణమే ప్రసారం చేయాల్సిన పరిస్థితి ఏర్పడినా, ఆ సవాలును అధిగమించాలని రాజీవ్ కుమార్ జైన్ సూచించారు.

---------------------------

ద్రోణి ప్రభావంతో రాబోయే మూడు రోజుల్లో ఆంధ్రప్రదేశ్ లోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని అమరావతి వాతావరణ కేంద్రం పేర్కొంది. కొన్ని ప్రాంతాల్లో గరిష్ఠంగా గంటకు 50 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశముందని వాతావరణ శాఖ అధికారి ఎల్. నారాయణ తెలియజేస్తూ,

వాయిస్..20 సెకన్లు

తెలంగాణలోని పలు జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది.

======================